సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

సాగునీటి గేట్ల నిర్వహణ అధ్వానం



- మరమ్మతులకు నోచని సాగునీటి గేట్లు
- నిధుల్లేక నిర్వహణ ఇక్కట్లు
- క్రస్ట్‌గేట్లకు గ్రీస్ పూయలేని దుస్థితి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కొన్నేళ్లుగా మరమ్మతులు మరచిపోవడంతో సాగునీటి నిర్వహణకు ఇక్కట్లు తప్పడం లేదు. ప్రధాన ప్రాజెక్టుల వద్దనున్న క్రస్ట్‌గేట్లు, పంటకాలువలకు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ గేట్లు మొరాయిస్తున్నాయి. ఎప్పుడు ఏదీ పనిచేయకుండా ఆగిపోతుందో తెలియక జలవనరుల శాఖ ఇంజినీర్లు తలలుపట్టుకుంటున్నారు. మొరాయిస్తున్న గేట్లకు అయ్యే ఖర్చులు కూడా నిధులు ఉండటం లేదు. దీంతో నిర్వహణకు రోజురోజుకూ తీసికట్టుగా మారుతోంది. ఈ సీజన్‌లోనే పిఎబిఆర్, ఎంపిఆర్, సుబ్బరాయసాగర్ మూడు ప్రాజెక్టుల వద్ద గేట్లు మొరాయించాయి. వీటిని సరిచేయడానికి హెచ్‌ఎల్‌సి అధికారులు నానా అవస్థలు పడే పరిస్థితి నెలకొంది.

మూడేళ్లుగా మరమ్మతులకు ఒక్క రూపాయీ లేదు

గడిచిన పదేళ్లలో చూసినప్పుడు హెచ్‌ఎల్‌సి సర్కిల్ పరిధిలో మరమ్మతులకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు రూ.1.31 కోట్లు. ఇందులో విడుదల చేసింది. రూ.1.23 కోట్లు ఇకపోతే మూడేళ్లుగా ఒక్క రూపాయి నిధులు కూడా హెచ్‌ఎల్‌సి సర్కిల్ పరిధిలో నిధులు ఖర్చు పెట్టలేదు. క్రస్ట్‌గేట్ల గ్రీస్ పూయడానికి కూడా పైసల్లేని పరిస్థితి నెలకొంది. ఇక వీటి నిర్వహణ చూసేందుకు ఉండాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది గురించి వేరే చెప్పాల్సిన పనిలేదు. నిర్వహణలో కీలకంగా వ్యవహరించే లస్కర్లు లేరు. ఇక గేట్ల వద్ద ఆపరేట్ చేయడానికి ఎలక్ట్రీషియన్ ఉండాలి. ఆ ఎలక్ట్రీషియన్లు లేరు. ఏదైనా పొరపాటు జరిగితే బయట వ్యక్తులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ ఏడాది మూడు ప్రధాన ప్రాజెక్టుల వద్ద అదే పరిస్థితి

అనంతపురం జిల్లా పరిధిలో హెచ్‌ఎల్‌సి సర్కిల్ పరిధిలో పిఎబిఆర్, ఎంపిఆర్, సుబ్బరాయసాగర్, చాగళ్లు రిజర్వాయర్లు ఉన్నాయి. పిఎబిఆర్ వద్ద కుడికాలువకు నీరు విడుదల చేయడానికి హెచ్‌ఎల్‌సి అధికారులు ప్రయత్నిస్తే గేటుపైకి లేవలేదు. దీంతో నాలుగైదు రోజులుగా ఇంజినీర్లు అవస్థలు పడ్డారు. వివిధ ప్రాంతాల నుంచి నిపుణులను పిలిపించి సరిచేసే ప్రయత్నం చేశారు. చివరకు సంగం ప్రాజెక్టు నిపుణులు వచ్చాక ఆ కాలువ గేటు సోమవారం సాయంత్రానికి తెరుచుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇక పిఎబిఆర్‌లోనే విద్యుత్ ఉత్పత్తికి వదిలే గేట్లు మూతపడటం లేదు. దాని మూతవేయడానికి కూడా అధికారులు ప్రయత్నిస్తున్నారు. మిడ్‌పెన్నార్ గేటు ఎత్తే సమయంలో పడిపోయి కొద్దిరోజులు దక్షిణ మధ్య కాలువకు నీరు ఆగిపోయి ఉన్నాయి. దాన్ని అధికారులు తాత్కాలికంగా సరిచేసే చర్యలు చేపట్టారు. సుబ్బరాయసాగర్ గేటుపైకి లేవడం లేదు. నీరు మొత్తం తగ్గిపోయే వరకు ఏమి చేయలేమని అధికారులు చేతులెత్తేశారు. ఇలా అన్ని ప్రాజెక్టుల వద్ద కనీస మరమ్మతులు లేని పరిస్థితి కన్పిస్తోంది.

సంవత్సరం	బడ్జెట్ కేటాయింపులు (లక్షల్లో)	ఖర్చుపెట్టిన నిధులు
2013-14	1.78	1.22
2014-15	1.60	00
2015-16	1.19	0.68
2016-17	1.44	0.16
2017-18	118.19	118.19
2018-19	2..57	2.57
2019-20	0.39	0.39
2020-21	0.15	00
2021-22	0.02	00
2022-23	0.02	00
2023-24	00	00
2024-25	00	00

రైతు సంక్షేమ ప్రభుత్వం

46.85 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు అందజేశాం
డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రూ.1,654 కోట్ల లబ్ధి
రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోరుతూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందనిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ మండలం రాంపురం గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ అన్నదాత మేలు కోరే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చాలన్న లక్ష్యంతో రైతన్నా మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అధికారులు సూచనల మేరకు పంట మార్పిడి చేస్తామని రైతులు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, పారిశ్రామికాభివద్ధితో పాటు వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నామన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా 46.85 లక్షల మందికిపైగా రైతులకు రూ.6,310 కోట్లు అందజేశామన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు 1,654 కోట్లు లబ్ధి కలిగిందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటరమణ, పులివెందుల పార్థసారథి రెడ్డి, యాదవ్, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవయ్య, శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, జడ్పీటీసీ నారాయణ స్వామి, పెనుకొండ ఏడీఏ కృష్ణమీనన్, తహాశీల్దార్ స్వాతి, ఎంపీడీవో నరేష్, మండల వ్యవసాయ అధికారి కెసి.చందన, ఉద్యాన శాఖ అధికారి రాంప్రసాద్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఓబులేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

రైతుల ద్రోహి జగన్

ఐదేళ్ల పాలనలో వ్యవసాయానికి ఎలాంటి మేలు చేయకుండా రైతుల ద్రోహిలా మారి పాలన సాగించారని మంత్రి సవిత విమర్శించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుల పేరుతో పార్టీ పెట్టుకున్న జగన్...అన్నదాతలను అన్ని విధాలా వేధించారన్నారు. అయిదేళ్ల అసమర్థ పాలనలో డ్రిప్ ఇరిగేషన్‌ను నాశనం చేశారన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి, రైతులపై ఆర్థిక భారం మోపాలని చూశాడన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కూడా అందజేయలేదన్నారు.

గ్రామసచివాలయాల శాఖాధికారి నియామకం

ప్రజాశక్తి-బత్తలపల్లి

గ్రామ వార్డు సచివాలయల ప్రత్యేక అధికారిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగోన్నతిపై విచ్చేసిన రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా ఎంపీడీవో నరసింహానాయుడును కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిగా రామ్మోహన్ నాయుడును నియమించినట్లు ఎంపీడీవో నరసింహా నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామవార్డు సచివాలయల శాఖ అధికారి (ఎంజిఒ) రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన, పనితీరును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో నీటి ప్రాజెక్టులు పనులను వేగవంతంగా పూర్తి చేసి, భూగర్భ జలాలను పెరిగేందుకు కషి చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో చిన్న నీటిపారుదల, హెచ్‌ఎంఎస్‌ఎస్ ఇంజినీరింగ్ అధికారులతో పిపిటి ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత వర్షాభావం ఎదుర్కొంటున్న జిల్లాలో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ఇరిగేషన్, భూగర్భజల శాఖ అధికారులు సమన్వయంగా కషి చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. చిన్న నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, హెచ్‌ఎంఎస్‌ఎస్ ఈఈ రాజస్వరూప్ కుమార్‌లు జిల్లాలో నీటి ప్రాజెక్టుల పరిస్థితిని తెలియజేశారు. ఈ సమావేశంలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఈఈలు మురళి శ్రీనివాసులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డప్ప, మైనర్ ఇరిగేషన్ డిఈ గంగాద్రి, సిపిఒ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వీఆర్వో ఆడియో కలకలం..!

ఫోన్‌లో రైతునుంచి లంచం డిమాండ్

ప్రజాశక్తి-నార్పల

అనంతపురం జిల్లా నార్పల మండలం దగుమర్రి గ్రామానికి చెందిన వీఆర్వో లంచం అడిగినట్లు ఓ ఆడియో కలకలం రేగింది. బుధవారం నాడు ఈ ఆడియో వైరల్ కావడంతో లంచం వ్యవహారం బయటకు వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... దగుమర్రి వీఆర్వోగా వెంకోబారావు పని చేస్తున్నారు. రైతు నుంచి భూమి మ్యుటేషన్ సంతకం కోసం లంచం డిమాండ్ చేస్తూ సదరు విఆర్ఒ ఫోన్లో బేరసారాలు సాగించారు. "మ్యుటేషన్ సంతకం కావాలంటే రూ.38 వేలు ఇవ్వాలు ఇవ్వండి.. లేకుంటే మీ విషయాన్ని తహశీల్దార్‌తోనే మాట్లాడుకోండి.' అంటూ సదరు విఆర్వో ఆ రైతుకు తెలియజేశారు. ఈయన మాట్లాడిన మాటలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ఆడియో బయటకు రావడంతో మండలంలో రెవెన్యూ శాఖ ఎంత అడ్డుగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవలి కాలంలో రెవెన్యూ ఏ పని చేయాలన్నా కొందరు అధికారులు డబ్బులు అడుగుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఉపాధిపై గ్రామసభలు

ప్రజాశక్తీ -నంబులపూలకుంట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు మండల పరిధిలో చేపట్టిన పనులపై ఈనెల 3నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పార్థసారథి, ఈసీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నెల 3న టిఎన్ పల్లి, 4న మర్రికొమ్మదిన్నె, పడమర నడింపల్లి, ధనియాన్ చెరువు, 5న వంకమద్ది, 11న వెలిచెలమల, ఎదురుదొన, 13న మేకలచెరువు, 16న పెడబల్లి, 19న ఎన్పీకుంట, 20 పి.కొత్తపల్లి, 26న గౌకనపేట, 27న తిమ్మమ్మమర్రిమాను, 31న బలిజపల్లి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. గత నెల 26 నుంచి ఈనెల 20వరకు సోషియల్ ఆడిట్ బృందం పరిశీలించిన విషయాలను గ్రామసభల్లో వెల్లడిస్తామన్నారు. ఆ గ్రామీణులు అభ్యంతరాలపై ఫిర్యాదులు ఇవ్వవచ్చని వారు సూచించారు.

మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టండి

సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రజల జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్న మాదకద్రవ్యాలు, గంజాయి, బెల్ట్‌షాపులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నాడు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవింద నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలు, కర్ణాటక మద్యం అమ్మకాలు ఎక్కువయ్యాయన్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణ జోరుగా ఉందన్నారు. ప్రభుత్వం ఆదాయమే పరమావధిగా తెచ్చిన ఎక్సైజ్ పాలసీ వల్ల వేల సంఖ్యలో మద్యం షాపులు ఏర్పాటు అయ్యాయన్నారు. గంజాయి డ్రగ్స్, మాదకద్రవ్యాలతో యువత పెడదోవ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి బాబా వల్ల పుట్టపర్తి ప్రాంతానికి ప్రపంచ గుర్తింపు లభించిందని, అలాంటి ప్రాంతాల్లో మద్యం, గంజాయి విక్రయాలు లాంటివి జరగడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. గంజాయి నియంత్రణలో భాగంగా అన్ని గ్రామాల్లో విరివిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, వ్యకాసం జిల్లా అధ్యక్షులు సాకే వెంకటేష్, రమాదేవి, లక్ష్మన్న, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు 'మంగళకర' విద్యార్థి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర కళాశాల విద్యార్థి ఫుట్‌బాల్ టోర్నమెంట్లో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మంగళకర కళాశాలలో బిబిఎ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బోయ బాబు విశాఖపట్నంలో జరిగిన అంతర్ జిల్లాల సీనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచి సీనియర్ మెన్స్ సంతోష్ ట్రోఫీ ఫుట్బాల్ సీనియర్ జాతీయ జట్టుకు ఆంధ్రప్రదేశ్ తరపున పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్ ఏవో జయచంద్ర రెడ్డి, మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, పీడీ శ్రీనివాసులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు.

తోపుదుర్తిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-ఆత్మకూరు

కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని, అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని తోపుదుర్తి గ్రామంలో రూ. 2.72 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్, రూ. 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ సమస్యతో రైతులు పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతుండగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించామన్నారు. గత టిడిపి హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనినీ కమీషన్ల కోసం మాజీ ఎమ్మెల్యే ముందుకు సాగనివ్వ లేదన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేయించలేని అసమర్థుడు ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో రూ. 80 కోట్లు దోపిడీ చేశారన్నారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో కూడా గతంలో పార్టీ చూసి ఇచ్చారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడా లేదన్నారు. గ్రామంలో మారెమ్మ ఆలయం నిర్మాణం, పలు పనులపై ప్రజలు విన్నవించగా అన్నింటినీ త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న కూటమి నాయకులు

ప్రజాశక్తి - రొద్దం

మండలం లోని ఎం.కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు బుధవారం భూమిపూజ చేశారు. విగ్రహాన్ని తన సొంతనిధులతో ఇస్తున్నట్లు మంత్రి సవిత హామీ ఇచ్చిన నేపథ్యంలో బుధవారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం పెట్టేందుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాధవ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, రొద్దం నరసింహులు, టీడీపీ మండల కన్వీనర్ నరహరి, టైలర్ ఆంజనేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, రొద్దం క్లస్టర్ ఇంచార్జ్ సిద్దన్న, సర్పంచి నాగరాజు, పెద్ద వీరన్న, నారాయణ,డీలర్లు ఆదిశేషు, బాబు, రొద్దం ఫీల్డ్‌అసిస్టెంట్ నరసింహమూర్తి, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలు వేగవంతం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో సేవలను సులభతరం, వేగవంతం చేయడానికికరెన్సీ కౌంటింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈసందర్భంగా ఆయన బుధవారం కౌంటింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ రెవెన్యూ, ఖజానా విభాగాల్లో కౌంటింగ్ మిషన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పురపాలక సంఘంలో నూతనంగా డబ్బులు లెక్కించే యంత్రాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

నగదు లెక్కించే యంత్రాలను పరిశీలిస్తున్న కమిషనర్

విజన్ డాక్యుమెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సెర్ఫ్ సీఈవో ఆదేశాలతో విజన్ డాక్యుమెంట్స్‌పై మోడల్ మండలాల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా సమాఖ్య కేంద్రంలో బుధవారం ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెఎన్.నర్సయ్య ప్రారంభించారు. ఇందులో ఐదు సంవత్సరాలకు సంబంధించి భవిష్యత్ కళ (విజన్ బిల్డింగ్) చేయడం జరుగుతుందని, మండల సమైక్య స్థాయిలో, గ్రామ సంఘం స్థాయిలో గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, జీవనోపాదులు, అభివద్ధికి అవసరమైన విజన్ డాక్యుమెంట్ చేసుకునే విధంగా శిక్షణ కార్యక్రమం నాలుగు రోజులపాటు జరుగుతుందని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఐబి ఎంకె.సత్యనారాయణ, డిపిఎం హెచ్‌ఆర్ ఫైనాన్స్ రామిరెడ్డి, జిల్లా స్థాయి టివోటీలు భారతమ్మ, ఏపీఎం ముత్యాలప్ప పాల్గొన్నారు.

మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి మున్సిపాల్టీలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలలో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో పాటు మున్సిపల్ మేనేజర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాలు, బాలకష్ణ జనార్ధన, రామానుజులు, రాజేష్, సిపిఎం నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సహాయకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి మడకశిర, టౌన్

మడకశిర మండలంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పాఠశాల సహాయకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ భాస్కర్ తెలిపారు. బయాలజీ, హిందీ, సోషియల్ ఉర్దూ, అకాడమిక్ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. డిగ్రీ, బి.ఎడ్ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులుగా మల్లికార్జున

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఎన్ మల్లికార్జునను వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. తనకు ఈ పదవి రావటానికి మద్దతు ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

వికలాంగుల్లో ఆత్మస్థైర్యం నింపాలి

ప్రజాశక్తి - హిందూపురం

అటు కుటుంబ సభ్యులు ఇటు ఉపాధ్యాయులు వికలాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కృషి చేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి వికలాంగుడిలో ఏదో ఒక విధమైన విభిన్నమైన ప్రతిభ ఉంటుందన్నారు. ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు శిక్షణ ఇస్తూ అభివద్ధికి కషి చేస్తున్న పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, పుల్లయ్య, న్యాయవాదులు మురళి, రవిచంద్ర, గురునాథ్, భవిత కేంద్రం శిక్షకులు లలిత, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎనుకొండ : స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జయప్ప ఆధ్వర్యంలో కళాశాలలో పని చేస్తున్న వికలాంగుడైన సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, అటెండర్ చెన్నకేశవులును అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ యశోద రాణి, అధ్యాపకులు హరీష్ బాబు, హరిప్రసాద్, రామన్న, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఒ నాగరాజు నాయక్ మాట్లాడుతూ వికలాంగులకు ఆటలలోను, చదువులోను ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కుళ్లాయప్ప, నరసమ్మ, హర్షిణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రొద్దం :మండలంలోని రొద్దం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా మండల విద్యాధికారులు అరవింద్ కుమార్, జయభాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులను సమానంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగలక్ష్మి, మల్లికార్జున, గోకుల్, రామాంజినేయులు, ఐఈఆర్‌టీ సిబ్బంది ప్రశాంతి లక్ష్మి, నందిని, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక భవిత కేంద్రంలో బుధవారం రెండవ మండల విద్యాధికారి ఆనంద్ బాబు, ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీబాయి, ఎంపీ యుపిఎస్ స్కూల్ హెచ్ఎం మస్తాన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు లింగరాజు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : వింగులు అన్ని రంగాల్లో రాణిస్తుండడం ఎంతో గర్వించదగ్గ విషయమని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. అంగవైకల్యం లక్ష్యసాధనకు ఏమాత్రం అడ్డుకారాదని సూచించారు. బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఎంఇఒలు, ఎంజీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, దుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణతో పాటు భవిత ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తలుపుల : మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఆఫీస్ నందు వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్మన్ ఎంపీడీవో నసీమా, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ రఘురాం, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : నల్లచెరువు ఉన్నత పాఠశాల "భవిత కేంద్రం" నందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు తిరుపాల్ నాయక్, చన్నకేశవ కుమార్, హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రంగారావు, ఎంఇఒ కృష్ణమోహన్, హెచ్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి :మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎంఇఒ సుధాకర్‌నాయక్, నరసింహులు, స్కూల్‌కమిటీ చైర్మన్ ఖాదిరెడ్డి, మంజుల, చంద్ర, బాలాజీ , వికలాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్యకళాశాలల ప్రయివేటీకరణ దుర్మార్గం : వైసిపి

ప్రజాశక్తి - రొద్దం

వైద్య కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయం దుర్మార్గమని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. మండలంలోని ఎం. కొత్తపల్లి పంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎం. కొత్తపల్లి గ్రామంలో పర్యటించి, కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, చెన్నాపురం, ఎం.కొత్తపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ బుధవారం మండల కేంద్రంలో వైసీపీ సీనియర్ నాయకుడు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలల ప్రయివేటీ కరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప, సర్పంచి నాగలక్ష్మి రాజు, నాయకులు రమణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పతాంజలి, నారాయణస్వామి, రంగారెడ్డి, మహేష్, నాగభూషణం, మారుతితో పాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం నియోజకవర్గంలో వైసిపి బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేద్దామని ఆ పార్టీ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. బుధవారం వివిధ వార్డులకు చెందిన ఇన్చార్జులకు కోటి సంతకాల పుస్తకాలను పార్టీ కార్యాలయంలో వేణురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ అధిష్టానం పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతకాలను సేకరిస్తున్న ఉషశ్రీచరణ్

ఆర్.ఓ.సి.నెంబర్: 198/2018/G1, **తేది:02.12.2025**

హిందుపురము పురపాలక సంఘము

Notice

హిందూపురం మున్సిపాలిటీ – సత్యసాయి జిల్లా, రోడ్డు అభివృద్ధి ప్రణాళిక **(Road Development Plan)** మరియు ప్రభావిత భూస్వాములకు టి.డి.ఆర్ (TDR) మంజూరు పై అభ్యంతరాలు / సూచనలు కోరడము గురించి.

హిందుపురము మున్సిపల్ కౌన్సిల్ రెసల్యూషన్ నెం. 689, తేదీ: 27.09.2022 ప్రకారం, హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే ఫీడర్ రోడ్ సుమారు 0.90 కి.మీ పొడవు కలిగిన రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (Road Development Plan) RDP No.402/2021/AHUDA, తేది: 01.03.2021 ఆమోదించియున్నారు. ఈ ప్రణాళిక ప్రకారం, మాస్టర్ ప్లాన్ రోడ్ లో ప్రభావితమైన ప్రైవేటు భూములు స్వాధీనం చేసుకొని, సంబంధిత భూస్వాములకు G.O.Ms.No.119 MA&UD, తేదీ: 28.03.2017 లోని రూల్ 167,168, మరియు G.O.Ms.No.223 MA&UD, తేదీ: 09.07.2018, ప్రకారం TDR బాండ్లు (Transferable Development Rights) మంజూరు చేసే ప్రతిపాదనను హిందుపురము మున్సిపల్ కౌన్సిల్ పై తెలిపిన కౌన్సిల్ రెసల్యూషన్ మేరకు ఆమోదం తెలిపినది.

తదుపరి ఈ క్రింద తెలిపిన వ్యక్తులకు టిడిఆర్ ఇవ్వడానికి సంబంధించి 15 రోజులలో ప్రజల నుండి తమ అభ్యంతరాలు లేదా సూచనలు ఆహ్వానించడానికి ఈ పత్రికా ప్రకటనను దినపత్రిక లో ప్రచురిస్తున్నాము. ఈ విషయములో ఏ ఆస్తి లేదా ఆస్తి యజమాని పై ఏదైనా నిర్దిష్ట అభ్యంతరాలు లేదా సూచనలు రాతపూర్వకంగా ఇవ్వకపోతే ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించబడుతుంది మరియు హిందూపురం మున్సిపాలిటీ వారు బాదిత ఆస్తి యజమానులకు టి.డి.ఆర్ జారీ చేయబడుతుందని, ఇందుములముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్

రైల్వే ఫీడర్ రోడ్

ప్రభావిత టౌన్ సర్వే నంబర్లు : 448, 446, 445, 437, 438, 408, 407, 406, 405, 379, 378, 377, 376, 324, 323, 314, 313, 311, 310, 309, 308

క్ర. సం.	ఇంటి నెం.	అభ్యర్థి పేరు	తండ్రి/భర్త పేరు	స్ట్రక్చర్ నెం.	గ్రామ ఖాతాలు	రిమార్కులు
1	# 6-1-115 # 6-1-116	బి. సరోజమ్మ	ప్రమీల	R8	హిందూపూర్ పార్ట్-III	
2	# 6-1-113 # 6-1-114	ఎస్ హనుమాన్ రావు	దివంగత శాందు రావు	R9	హిందూపూర్ పార్ట్-III	
3	# 6-1-112	టి.ఎం.డి. యూసుఫ్	టి అబ్దుల్ రసూల్	R10	హిందూపూర్ పార్ట్-III	
4	# 6-1-111	షేక్ అబ్దుల్లా	టి అబ్దుల్ రసూల్	R11	హిందూపూర్ పార్ట్-III	
5	# 6-1-110, 6-1-110a	ఎస్.కె. సత్యనారాయణ	ఎస్ కుల్లయప్ప	R12	హిందూపూర్ పార్ట్-III	
6	# 6-1-109	కె. రేయాజుల్లా, కె.జియావుల్లాఖాన్ అమీద్‌ఖాన్, చాంద్	ఇబ్రహీం ఖాన్	R13	హిందూపూర్ పార్ట్-III	W.P.12625/2022 filed in Hon'bel High Court of A.P., for compensation
7	6-1-106,107,108	పి.ఎ. జాకిర్	పి ఎ షుకూర్	R14	హిందూపూర్ పార్ట్-III	
8	6-1-106,107,108	పి.ఎ. జాకిర్	పి ఎ షుకూర్	R14A	హిందూపూర్ పార్ట్-III	
9	# 6-8-47	హెచ్ నర్సోజీ రావు	హుస్సింజి రావు	R15	హిందూపూర్ పార్ట్-III	
10	# 6-1-105	మహాబూబ్ బీ	అబ్దుల్ రసూల్ సాట్	R16	హిందూపూర్ పార్ట్-III	
11	# 6-1-104	టి. రోషన్ అలీ	అబ్దుల్ రసూల్ సాట్	R17	హిందూపూర్ పార్ట్-III	W.P.13777/2022 filed in Hon'bel High Court of A.P., for compensation
12	# 6-1-103	ఎం. కృష్ణమూర్తి	ఆది నారాయణప్ప	R18	హిందూపూర్ పార్ట్-III	
13	6-1-101,102 6-1-102a, 102b	జి. సత్యనారాయణ	నంజప్ప	R19	హిందూపూర్ పార్ట్-III	
14	6-1-0100	టి జె జగన్నాథం	టి జె బద్రీనాథ్	R20	హిందూపూర్ పార్ట్-III	
15	# 6-1-99	మనోహర్ (ఎస్ ఎల్ శంకర్)	లేట్ జి చెన్నైయ	R22	హిందూపూర్ పార్ట్-III	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
16	#6/1/99	ఆర్ శ్రీరాములు (ఇందిరమ్మ)	శ్రీరాములు	R23	హిందూపూర్ పార్ట్-III	
17	6-1-99a	కె రత్నాకర్	కె కలప్ప	R24	హిందూపూర్ పార్ట్-III	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
18	# 6-1-98	ఎస్.సతీష్ కుమార్ (నారాయణప్ప)	జి నారాయణప్ప లేట్	R25	హిందూపూర్ పార్ట్-III	
19	# 6-1-97	ఇమ్దాదుల్లా (ఎం న్యామతుల్లా)	మొహమ్మద్ న్యామతుల్లా	R26	హిందూపూర్ పార్ట్-III	
20	6-1-93a	బి. కుళ్లాయప్ప	బి లక్ష్మయ్య లేట్	R27	హిందూపూర్ పార్ట్-III	
21	6-1-93b	బి. నాగరాజు	బి లక్ష్మయ్య	R28	హిందూపూర్ పార్ట్-III	
22	6-1-93-1	శాంత రాజు (కె.వి. సుదర్శన్)	బి గంగప్ప	R29	హిందూపూర్ పార్ట్-III	
23	# 6-1-93	ఎం.వి. విజయ్ కుమార్	మాకం వెంకటరమణయ్య	R30	హిందూపూర్ పార్ట్-III	
24	# 6-1-92	ఎం సురేష్ రావు	ఎం నారాయణ రావు	R31	హిందూపూర్ పార్ట్-III	
25	# 6-1-91	ధనలక్ష్మమ్మ	డి.ఎస్.రామచంద్రప్ప	R32	హిందూపూర్ పార్ట్-III	
26	# 6-1-90	వై వి గాయత్రి	వై వి వెంకటేసులు	R33	హిందూపూర్ పార్ట్-III	
27	# 6-1-89	ఎం రమేష్ కుమార్	మంగీలాల్	R34	హిందూపూర్ పార్ట్-III	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
28	# 6-5-15C	ఎస్.ఎన్.ప్రహ్లాద్	ఎం.నారాయణప్ప	R35	హిందూపూర్ పార్ట్-III	
29	6-1-88a, 88b	హెచ్. నాగరాజు రావు	సుబ్బ నరసయ్య	R36	హిందూపూర్ పార్ట్-III	
30	6-1-88A	ఎస్ లక్ష్మి సుదీర్	ఎస్ వి సుధీర్	R37	హిందూపూర్ పార్ట్-III	
31	6-1-87a to c, 6-1-88	హెచ్. నర్సోజిరావు	హుస్సేన్జీరావు	R38	హిందూపూర్ పార్ట్-III	
32	6-1-87a, 6-1-87-1, 6-1-87	హాఫీజా బేగం (అల్లాబకాష్) ఎ నయాజ్ అహ్మద్)	లేట్ ఎం అల్లబకాష్	R39	హిందూపూర్ పార్ట్-III	
33	6-1-86a, 06-01-1986	కె. అశ్వర్థప్ప	కె. నారాయణప్ప	R40	హిందూపూర్ పార్ట్-III	
34	# 6-1-84, 6-1-83	ప్రెసిడెంట్ కోత గారిది (జె వి వేణుగోపాల్)	అధ్యకుడు (కొత్త గారిది సంఘం) జి సి శ్రీధర్	R41	హిందూపూర్ పార్ట్-III	
35	# 6-1-82, 6-1-81	ముత్తూత్ ఫైనాన్స్	అధ్యకుడు (కొత్త గారిది సంఘం) జి సి శ్రీధర్	R42	హిందూపూర్ పార్ట్-III	
36	6-1-80,80a	Sr మరియెట్టా దాస్ (S Md రషీద్, S షహనాజ్)	దివంగత మూలన్ పప్పు	R43	హిందూపూర్ పార్ట్-III	
37	# 6-1-78	ఎస్ రవీంద్ర నాథ్	ఎస్.నరసింహులు	R44	హిందూపూర్ పార్ట్-III	
38	# 6-1-78	డి పెద్ద కృష్ణప్ప (సరోజమ్మ, 3 కుమార్తెలు)	రామలింగప్ప	R45	హిందూపూర్ పార్ట్-III	
39	6-1-75,76,77	పాముదుర్తి లక్ష్మి	పాముదుర్తి అశ్వర్థనారాయణ రెడ్డి	R46	హిందూపూర్ పార్ట్-III	

ప్రభావిత టౌన్ సర్వే నంబర్లు : 93, 92, 91, 90, 79, 78, 77, 76, 75, 74, 69, 70, 306, 305, 304, 294, 295, 293, 290, 289, 286, 285,287

క్ర. సం.	ఇంటి నెం.	అభ్యర్థి పేరు	తండ్రి/భర్త పేరు	స్ట్రక్చర్ నెం.	గ్రామ ఖాతాలు	రిమార్కులు
40	3-1-123/A/B 3-1-124/A/B	ఎస్ హనుమాన్ రావు	సాండురావ్	L1	హిందూపూర్ పార్ట్-III	
41	3-1-125/A/B	ఎస్ హనుమాన్ రావు	సాండురావ్	L1A	హిందూపూర్ పార్ట్-III	
42	3-1-0126	పిజె ఎండి జావీద్, హమీద్, ఆసిఫ్	మొహమ్మద్ జాజల్	L2	హిందూపూర్ పార్ట్-III	
43	3-1-127/A	పిజె ఎండి జావీద్, హమీద్, ఆసిఫ్	మొహమ్మద్ జాజల్	L2A	హిందూపూర్ పార్ట్-III	
44	3-17-19.	పిజె ఎండి జావీద్, హమీద్, ఆసిఫ్	మొహమ్మద్ జాజల్	L2B	హిందూపూర్ పార్ట్-III	
45	3-1-0127	మోహన్ రావు	ప్రభావతి	L3	హిందూపూర్ పార్ట్-III	
46	3-1-0129	ఎం ఎస్ సునీత బాయి	కె చోటురావ్	L4	హిందూపూర్ పార్ట్-III	
47	3-1-0130	ఎం ఎస్ సునీత బాయి	కె చోటురావ్	L4A	హిందూపూర్ పార్ట్-III	
48	3-17-18.	ఎం ఎస్ సునీత బాయి	కె చోటురావ్	L4B	హిందూపూర్ పార్ట్-III	
49	3-1-0131	పి.ఎ.జాకిర్	సుకుర్సాబ్	L5	హిందూపూర్ పార్ట్-III	
50	3-1-0132	పి.ఎ.జాకిర్	సుకుర్సాబ్	L5A	హిందూపూర్ పార్ట్-III	

తరువాయి 7లో..

మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

విశాఖలో నిర్వహించే సిఐటియు అఖిలభారత మహాసభలను విజయవంం చేయాలని ఆసంఘం నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ యందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు రజియా, గాయత్రి ఆధ్వర్యంలో ఆలిండియా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీదేవి , జిల్లా కమిటీ సభ్యులు కొండా వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవి , స్థానిక నాయకులు ఊటుకూరు కిష్టప్ప , అంగన్వాడీ వర్కర్లు , ఆశ వర్కర్లు రజియా , గంగరత్న , అశ్విని, చిరు వ్యాపారులు నాగమణి , నాగలక్ష్మి , కల్లు గీత కార్మిక సంఘం రామకృష్ణ , చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాబు, నేసే నాగరాజు, సభ్యులు సంజీవప్ప , షబ్బీర్, నాయకులు గోవిందప్ప, ఆటో డ్రైవర్లు నబీరసూల్, సంజీవ, అంజి , నరసింహులు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు : అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభలకు సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కేశవ, ఒడిసి మండల అధ్యక్షుడు కుళ్లాయప్ప, నరసింహులు, శ్రీనివాసులు, శశి కుమార్, నరసింహులు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

ప్రొహిబిషన్, ఎక్సైజ్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ యమ్. సుధాకర్ రెడ్డి బుధవారం కోడికొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. అలాగే వాహనాలను స్వయంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డు నిర్వహణ, వాహనాల పరిశీలన విధానంపై ఆయన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడికొండ చెక్‌పోస్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి - అమరాపురం

ముస్తాబైన హేమావతిలోని సిద్దేశ్వర ఆలయం

మండల పరిధిలోని హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం లక్ష దీపోత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడ, కార్యనిర్వహణ అధికారి నరసింహరాజు తెలిపారు. ప్రత్యేకమైన విద్య దీపాలంకరణను కర్నాటక నుంచి తెప్పించినట్లు చెప్పారు. లక్ష దీపోత్సవానికి ముఖ్య అతిథులుగా మడకశిర శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యుడు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవాల కమిటీ చైర్మన్ తెలిపారు.

ఎఫ్ లైన్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలో భూముల సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లను కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో భూమి సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు అందిన ఎఫ్ లైన్ దరఖాస్తుల పరిష్కారంపై మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసంలో సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు 175 దరఖాస్తులు అందాయని, వాటిలో కొన్ని ఆమోదించగా, నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరించడం జరిగిందని అన్నారు. మిగిలిన వాటిని ఎస్ఎల్ఏ పరిధిలోపు పరిష్కరించాలని సూచించారు. సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కాల పరిమితిలోగా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతగా వేగంగా పరిష్కరించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లేని వాటి గురించి సంబంధిత దరఖాస్తుదారులకు విపులంగా వివరించి చెప్పాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సర్వీస్ డెలివరీని అత్యంత నాణ్యత ప్రమాణాలతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మండల సర్వేయర్లు డిప్యూటీ సర్వేయర్ల పరిధిలో లేని ఏవేని సమస్యలు ఎదురైనప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం పొందాలని సూచించారు. దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ సూర్యనారాయణ రెడ్డి, సర్వే శాఖ ఏడీ విజయశాంతి, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గుడిబండ : మండలం సీసీ గిరి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సచివాలయ కేంద్రంలో బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ హాజరయ్యారు. అలాగే ముత్తుకూరు గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప ఆధ్వర్యంలో సచివాలయంలో సమావేశం నిర్వహించి రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప డైరెక్టర్ ప్రకాష్, అగ్రికల్చర్ ఆఫీసర్ వీరేష్, డీలర్ వెంకటేష్, బసవరాజు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందుతున్న ప్రయోజనాలు, పథకాల గురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి ప్రసాద్, ఎఒ విజయభారతి, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండల వ్యాప్తంగా బోరు బావులు కలిగినీటి ఆధారం కలిగిన రైతన్నలకు ప్రతి రైతు సేవా కేంద్రంలో 2025 -26 రబీకి సంబంధించి సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి వీర నరేష్ తెలిపారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి రైతు సేవ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీర నరేష్, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, సూపర్వైజర్లు, రైతు సేవ కేద్రం అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా అమలు చేస్తున్న పంచ సూత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, కలెక్టర్ శ్యామ్ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, హార్టికల్చర్, డ్రిప్ ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్ : మండల రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ మిట్టమీద పల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, టిడిపి రూరల్ కన్వీనర్ రాము, సింగిల్ విండో అధ్యక్షులు శంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ రెడ్డి, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ బావినహళ్లి ఆనంద్‌తో పాటు రైతులు నాయకులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు కి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారిణి దివ్య, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, రైతులు చిదంబరం రెడ్డి రైతులు పాల్గొన్నారు.

హిందూపురం : రైతులను అన్ని విధాలా ఆదుకొని ఆర్థికంగా ఎదగడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వక్తలు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రాయితీ పథకాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం రైతన్నా మీకోసం కార్యచరణ గ్రామసభ కిరికెర రైతు సేవా కేంద్రం పరిధిలోని మిట్టమీదపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ రాము, సింగల్ విండో చైర్మన్ శంకరప్ప, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ కుమార్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని కురుమామిడి పంచాయతీలోని రెక్కమాన్ బుధవారం రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆర్డీవో వివిఎస్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి షానావుల్లా, ఎఒ సయ్యద్ షాదాబ్, తహశీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండలంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎంపీడీవో రంగారావు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మండల రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎడిఎ లక్ష్మనాయక్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని 11 రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్,మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్,గ్రామ ఉద్యాన అధికారి చరిత్, మండల ఉద్యాన అధికారి అమరేశ్వరి, శాస్త్రవేత్తలు మాధవి లత,త్రికల మాధవి తదితరులు పాల్గొన్నారు.

వేతనం ఇవ్వలేదని యజమాని ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గనిలో పనిచేసేందుకు నెలకూలీలుగా వెళ్లిన వారికి కొన్ని నెలలుగా వేతనం ఇవ్వకపోవడంతో వారు యజమానికి చెందిన వస్తువులును ఎత్తుకెళ్లారు. దీనిపై కేసు నమోదు కావడంతో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బుధవారం నాడు విలేకరులకు వెల్లడించారు. మండలంలోని కోనాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్యామ్‌కిరణ్‌కు చెందిన గనిలో నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు ఇటీవల చోరీకి గురయ్యాయి. యజమాని ఫిర్యాదు మేరకు విచారణ చేయగా అతని వద్ద పని చేస్తున్న యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నగరి రవికుమార్ వీటిని ఎత్తుకెళ్లినట్లు తేలింది. ఇతను తనకు పరిచయం ఉన్న పామిడిలోని నాగిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న చిట్టావుల రాము, గార్లదిన్నె మండలం కల్లూరులో నివాసం ఉంటున్న ఉప్పర వీరేష్ అనే వ్యక్తులతో కలసి సోమవారం రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. విలువైన పేలుడు పదార్థాలను ఎత్తుకెళ్లడంతో ఏఎస్పీ రోహిత్ రంగప్రవేశం చేసి విచారణ ప్రారంభించారు. చోరి జరిగిన 24గంటల్లో దొంగలను పట్టుకున్నారు. తనకు రావాల్సిన జీతం ఇవ్వనందుకే వీటిని ఎత్తుకెళ్లినట్లు నిందితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐలు ఆంజనేయులు, నాగేంద్ర ప్రసాద్, శిక్షణ ఎస్ఐ చంద్ర శేఖరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్పీ రోహిత్ చౌదరి

51	3-1-0133	జి నంజప్ప	బసప్ప	L6	హిందూపూర్ పార్టు-III	
52	3-1-0133	జి నంజప్ప	బసప్ప	L6A	హిందూపూర్ పార్టు-III	
53	3-1-0136	కె యాకూబ్	ఇబ్రహీం సబ్	L8	హిందూపూర్ పార్టు-III	
54	3-1-0137	కె చంద్రశేఖర్	ఇబ్రహీం సబ్	L9	హిందూపూర్ పార్టు-III	
55	3-1-0138, 139,140	కె చంద్రశేఖర్	ఇబ్రహీం సబ్	L9A	హిందూపూర్ పార్టు-III	
56	3-1-0141	జగదీష్ బాబు	జి నాగరాజు	L10	హిందూపూర్ పార్టు-III	
57	3-1-0142	ఇర్షాద్ అహ్మద్	అల్లాబకాష్	L11	హిందూపూర్ పార్టు-III	
58	3-1-0142	పి.ఎం.నాసిర్ హుస్సేన్	పి ఎం పీర్ సబ్	L11A	హిందూపూర్ పార్టు-III	
59	3-1-143/A	పి.ఎం.నాసిర్ హుస్సేన్	పి ఎం పీర్ సబ్	L12	హిందూపూర్ పార్టు-III	
60	3-1-143/A	పి.ఎం.నాసిర్ హుస్సేన్	పి ఎం పీర్ సబ్	L12A	హిందూపూర్ పార్టు-III	
61	3-1-0144	జి శ్రీనివాసులు	జి తిప్పయ్య	L13	హిందూపూర్ పార్టు-III	
62	3-1-0144	జి శ్రీనివాసులు	జి తిప్పయ్య	L13A	హిందూపూర్ పార్టు-III	
63	3-1-144/1	జి రాధమణి	జి తిప్పయ్య	L14	హిందూపూర్ పార్టు-III	
64	3-1-0145	ATP జిల్లా కో-ఆప్ బ్యాంక్	ATP జిల్లా కో-ఆప్ బ్యాంక్	L15	హిందూపూర్ పార్టు-III	
65	3-1-0149	శంకరమ్మ & గంగాధరయ్య	గంగాదరయ్య	L16	హిందూపూర్ పార్టు-III	
66	3-1-0150	బి ఎస్ అల్లబకాష్	ఎస్.ఎ. బషీర్	L17	హిందూపూర్ పార్టు-III	
67	3-1-0150	రఫీక్	ఎస్.ఎ. బషీర్	L18	హిందూపూర్ పార్టు-III	
68	3-1-0150	రియాజ్	ఎస్.ఎ. బషీర్	L19	హిందూపూర్ పార్టు-III	
69	3-1-0151	అబ్దుల్ ఘని	రసూల్ ఖాన్	L20	హిందూపూర్ పార్టు-III	
70	3-1-0152	రిహానా బేగం	అబ్దుల్ గని	L21	హిందూపూర్ పార్టు-III	
71	3-1-0153	కె సైఫుల్లా ఖాన్	ఇస్మాయిల్ సబ్	L22	హిందూపూర్ పార్టు-III	
72	3-1-0154	ఎం ఖలీమ్ ఖాన్	యూసుఫ్ ఖాన్	L23	హిందూపూర్ పార్టు-III	
73	3-1-0155	ఎం సాదిక్ ఖాన్	యూసుఫ్ ఖాన్	L24	హిందూపూర్ పార్టు-III	
74	3-1-0155A	నరసింహ మూర్తి	బి శ్రీనివాసులు	L25	హిందూపూర్ పార్టు-III	
ప్రభావిత రేవిన్యూ సర్వే నంబర్లు : 72,78,79,83						
75	# 6-1-74	పి.ఎన్.జిక్రియ (సైఫుల్లా)	పి. నబీసాబ్	R47	హిందూపూర్ పార్టు-II	
76	# 6-1-73	దిల్షాద్ బాను	దివంగత ఇక్బాల్ భాషా	R48	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
77	6-1-73a	ఫాజిల్ (ఖాదర్ ఖాన్)	హయత్ ఖాన్	R48A	హిందూపూర్ పార్టు-II	
78	6-1-73a	ఎన్ ఎ మహముద్దీన్ బీ	ఖాదర్ ఖాన్	R49	హిందూపూర్ పార్టు-II	
79	6-1-72, 72 a.b.c	సి.ఆంజినేలుయు	సి.లక్ష్మినారాయణ	R50A	హిందూపూర్ పార్టు-II	
80	# 6-1-71	షాన్వాజ్	ఎన్.బాబ్ జాన్	R50B	హిందూపూర్ పార్టు-II	
81	6-1-68, 69,70	ఎన్. రఫీవుల్లా ఖాన్, ఎన్.నియాజుల్లా ఖాన్	హయత్ ఖాన్	R51	హిందూపూర్ పార్టు-II	
82	6-1-68 69,70	ఎన్. రఫీవుల్లా ఖాన్, ఎన్.నియాజుల్లా ఖాన్	హయత్ ఖాన్	R52	హిందూపూర్ పార్టు-II	
83	6-1-67a	షాజీదున్నీ సా (షేజాతున్నిసా)	హఫీజ్‌జి	R53	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed by M Dhanunjineyulu in Hon'bel High Court of A.P., for compensation
84	కాంపౌండ్ వాల్	షాజిదా బేగం	NA	R54	హిందూపూర్ పార్టు-II	
85	6-1-67b	ఎన్.ఎ. బషీర్	దివంగత అబ్దుల్ జలీల్ సబ్	R55	హిందూపూర్ పార్టు-II	
86	# 6-1-67	ఎస్. అబ్దుల్ వాహిద్	అబ్దుల్ గుఫర్ సాబ్	R56	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
87	6-1-6a, 6-6-2-229	హెచ్ సమియుల్లా	NA	R57	హిందూపూర్ పార్టు-II	
88	6-2-231	ఎస్. రాజేశ్వరి	కె. శేఖర్	R58	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
89	డోర్ నంబర్ లేదు	దేవరాజు (దంత వైద్యశాల)	బి ఆనంద్	R59	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
90	7-1-63a	శ్రీమతి నజ్మా బేగం	శ్రీ మహమ్మద్ ముస్తాక్	R61	హిందూపూర్ పార్టు-II	
91	7-1-62 d-1	నంజుండప్ప	జి.నాగప్ప	R62	హిందూపూర్ పార్టు-II	
92	7-1-62c	నంజుండప్ప (జి కుసుమ)	జి.నాగప్ప	R63	హిందూపూర్ పార్టు-II	
93	7-1-61/b-2	జి కుసుమ	నంజుండప్ప	R64	హిందూపూర్ పార్టు-II	
94	# 7-1-61 /B-1	ఎన్ నాగార్జున	నారాయణ స్వామి	R65	హిందూపూర్ పార్టు-II	
95	# 7-1-61A	ఎన్.ఎస్. కృష్ణమూర్తి	ఎన్. సీతారామయ్య	R66	హిందూపూర్ పార్టు-II	
96	# 7-1-57	జి చరణ్ కుమార్ (జి తిప్పేస్వామి)	జి.శివ కుమార స్వామి	R67	హిందూపూర్ పార్టు-II	
97	# 7-1-60	డి.ఎ.బద్రినాథ్	జి.ఎన్.శేశయ్య	R68	హిందూపూర్ పార్టు-II	
98	# 7-1-59A	డి.ఎం. కృష్ణమూర్తి	దేవాంగం మల్లప్ప	R69	హిందూపూర్ పార్టు-II	
99	# 7-1-59	మల్లికా	చంద్రశేఖర	R70	హిందూపూర్ పార్టు-II	
100	# 7-1-58	కె కుమార్ రెడ్డి	కె సుబ్బి రెడ్డి	R71	హిందూపూర్ పార్టు-II	
101	# 7-1-60/1	జి చరణ్ కుమార్ (జి తిప్పేస్వామి)	జి.శివ కుమారస్వామి	R72	హిందూపూర్ పార్టు-II	
102	7-1-55a	ఆర్ హెచ్ అనిల్ కుమార్	ఆర్ ఎస్ హనుమంతయ్య	R73	హిందూపూర్ పార్టు-II	
103	7-1-55c	ఎస్.సి.రాజు	బుడెన్సాబ్‌జి	R74	హిందూపూర్ పార్టు-II	
104	# 7-7-1	ఎ. నాగరాజు బి.కె. పార్థసారధి	ఆర్.వి.అప్ప స్వామి, బి.కె.నంజయ్య	R75	హిందూపూర్ పార్టు-II	
105	9-1-54.	ఆర్.ఎ.అరుణ్ కుమార్, ఆర్.ఎ.అనిల్ కుమార్	ఆర్ బి అశ్వర్థనారాయణ	R76	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon' bel High Court of A.P., for compensation
106	9-1-54c1	మధు & అనిత	చిక్క లింగే గౌడ్	R77	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
107	9-1-54/c	ఎస్. లక్ష్మి సుదీర్	ఎస్. సుదీర్	R78	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
108	9-1-54/2d	అడెమ్మ & చౌదమ్మ	జి నారాయణప్ప	R79	హిందూపూర్ పార్టు-II	
109	9-1-53A	ఎస్ నిర్మలదేవి	నరసింహయ్య	R80	హిందూపూర్ పార్టు-II	
110	9-1-52 & 25A	కె శంషాద్ బేగం	కె అన్వర్	R81	హిందూపూర్ పార్టు-II	
111	9-1-53B	కె అన్వర్	కె జలీల్సాబ్	R82	హిందూపూర్ పార్టు-II	
112	9-1-53C	కె అన్వర్	కె జలీల్సాబ్	R83	హిందూపూర్ పార్టు-II	
113	9-1-53a	కె ఎం మురళీకుమార్	కె ఎస్ ముద్దన్న	R84	హిందూపూర్ పార్టు-II	
114	9-1-34.	కె ఎం హరికుమార్	కె ఎస్ ముద్దన్న	R85	హిందూపూర్ పార్టు-II	
115	9-1-33.	పద్మమ్మ ,టి సురేష్, ఉష, కుశల్	దివంగత టి వెంకటేశులు, దివంగత టి శివశంకర్	R86	హిందూపూర్ పార్టు-II	
116	9-1-32.	ఎం జి రమేష్‌బాబు	టి ఎన్ రత్నైహ్	R87	హిందూపూర్ పార్టు-II	
117	9-1-1/7b	ఎస్ వెంకటరమణ	ఎస్ వెంకటస్వామి	R88	హిందూపూర్ పార్టు-II	
118	9-1-17A	నారాయణ మూర్తి రమేష్ గీత శ్రీనివాసులు	లక్ష్మీనారాయణజి	R89	హిందూపూర్ పార్టు-II	
119	9-1-10.	కె నారాయణప్ప	కె నరసింహులు	R90	హిందూపూర్ పార్టు-II	
120	9-1-9-1	టి.దాసప్ప (టి రేణుకా దేవి)	దివంగత సి వెంకట రమణ	R91	హిందూపూర్ పార్టు-II	
121	9-1-8.	కె.ఎ. అమూల్య	కె ఎ శ్రీనివాసమూర్తి	R92	హిందూపూర్ పార్టు-II	
122	9-1-8.	జాన్సి రాణి	పిహెచ్ సూర్య నారాయణ	R93	హిందూపూర్ పార్టు-II	
123	9-1-6.	ఎస్ సాయినాథ్	ఎస్ శ్రీష్ణ	R94	హిందూపూర్ పార్టు-II	
124	9-1-5/18	ఎం రామలక్ష్మమ్మ	మల్లెం వెంకట రమణ	R95	హిందూపూర్ పార్టు-II	
125	9-1-6E, 9-1-5/m	సి. ఎస్. లక్ష్మీ నారాయణ	సి ఎస్ లక్ష్మీనారాయణ	R96	హిందూపూర్ పార్టు-II	
126	9-1-6b, 9-1-5/15.16	జి విజయరామేష్	జి ఎన్ రమేష్	R97	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
127	9-1-5/ 14-1	సి ఎ లక్ష్మి	సి ఎం ఆది నారాయణ గుపా	R98	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
128	9-1-5/14	సీఎం ఆది నారాయణ గుప్తా	ముద్దన్న	R99	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
129	9-1-5/12	కె. తిమ్మయ్య, రాహుల్ గుప్తా	దివంగత వెంకటేష్ కుమార్	R100	హిందూపూర్ పార్టు-II	
130	9-1-5/12/a	ఆర్ చిన్నతిమ్మప్ప	రంగప్ప	R101	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
131	9-1-1/a3	ఎం ఎ సంజన్ సెట్టి	కె అర్జున్	R102	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
132	9-1-1.	ఆర్ ఆర్ విజయలక్ష్మి	రేవూరి రాధా కృష్ణయ్య	R103	హిందూపూర్ పార్టు-II	
ప్రభావిత రెవిన్యూ సర్వే నెంబర్లు:85,106, 108						
133	3-1-0159	పూజారి నాగన్న	పి సుబ్బరాయప్ప	L26	హిందూపూర్ పార్టు-II	
134	3-1-160/A	డి. నూరుల్లా ఖాన్	దస్తగిరి ఖాన్	L27	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
135	3-1-160/B	గుల్జర్బి	షేక్ మున్నవర్	L28	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation

మిగతా 8లో..

ఘనంగా బాబయ్య గంధం ఉత్సవం

సర్వమత సమ్మేళనంలో మత పెద్దల అభివాదం

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండలోని బాబయ్య ఉరుసు ఉత్సవాల్లో భాగంగా బుధవారం గంధం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది దర్గా పీఠాధిపతి కె.యస్.యస్.బి. సలావుద్దీన్, ముత్తవల్లి,మాజీ పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గంధం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ గంధం వేడుకలలో ముందుగా సర్వమత సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు గురువులు పాల్గొని వారి యొక్క మత ప్రవచనాలను భక్తులకు వివరించారు. వివిధ వన మూలికలు, సుగంధ ద్రవ్యాలు, గులాబీపూలతో తయారు చేసిన గంధాన్ని దర్గా పీఠాధిపతి సలావుద్దీన్, ముత్తవలి తాజ్ బాబా, 5 మంది 5 రకాల ఫకీర్లు వెంటరాగా గంధం బాబయ్య స్వామి సమాధికి సమర్పించారు. ఈ మహోత్సవానికి ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల నుండే కాకుండా సింగపూర్, దుబాయ్ తదితర దేశాల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. గంధం కార్యక్రమం మంగళవారం రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు కొనసాగింది. భక్తులు రాత్రి 8 గంటల నుండి 2 గంటల వరకు బాబయ్య స్వామి సమాధిని దర్శించుకున్నారు.

మతసామర్యంతోనే దేశ భవిష్యత్తు : బాబయ్య స్వామి ఉరుసు సందర్భంగా నిర్వహించిన సర్వమత సమ్మేళనంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మతసామరస్యంతోనే దేశభవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం తాజ్‌బాబా ఆధ్వర్యంలో జాబిలి చాంద్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి తెలుగు, ఉర్దూ, తమిళ కవులు, రచయితలు ఆధ్యాత్మిక వేత్తలు

పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు

పాల్గొన్నారు. సామాజిక సేవకుడుఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్‌ను తాజ్ బాబా ప్రముఖులు మత సామరస్య పురస్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెనాలి పీఠాధిపతి నిజాం సాహెబ్, ఉల్లాల్ దర్గా పీఠాధిపతి, సిక్కు గురువు జస్ జోత్ సింగ్, క్రైస్తవ సేవకులు జాన్ ప్రియ నాథ్, కవులు ముద్ద రంగప్ప, జూటూరి తులసీ దాస్, మహమూడ్ షాహీద్, మహబూబ్ ఖాన్, అతావుల్లా, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భోజన సౌకర్యం కల్పించిన మంత్రి : బాబయ్య స్వామి 753వ ఉరుసు ఉత్సవం సందర్భంగా భక్తులకు మంత్రి సవిత భోజన వసతి ఏర్పాటు చేశారు. బుధవారం పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 15 ఏళ్లుగా ఉరుసుకి వచ్చే భక్తులకు భోజనం అందిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తన వేరుశనగ పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -నంబులపూలకుంట

మండల పరిధిలోని ఖరీఫ్ సీజన్లో పంపిణీ చేస్తున్న వేరుశనగ కాయల నాణ్యత లోపించిందని నాణ్యత గల వేరుశనగ కాయలను పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం స్థానిక తహశీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతి పత్రం అందజేశారు.విత్తన వేరుశనగకాయలు రైతుల సమక్షంలో పరిశీలిస్తామని, నాణ్యమైన వేరుశనగకాయలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగిరెడ్డి, నాగరాజు,మల్ రెడ్డి, సోమిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీ పడొద్దు

ప్రజాశక్తి-హిందూపురం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యతలో రాజీ పడొద్దని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గుత్తేదారులకు సూచించారు. గుత్తేదారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చైర్మన్, మున్సిపల్ కమిషనర్ బుధవారం సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో ప్రజలకు అవసరమైన రహదారులు, కాలువ నిర్మాణంలో పనులు వేగవంతంగా చేపట్టాలని కోరారు. గుత్తేదారులు మాట్లాడుతూ, ఇప్పటికే తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో ఉన్నతాధికారుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని చెప్పారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, ఇంజనీర్లు వాణి, మదన్, లోకేష్, శంకర్, రాజేంద్ర మున్సిపల్ కాంట్రాక్టర్లు వైసి ప్రభాకర్, రంగనాథ్, చంద్రశేఖర్, బాలాజీ, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి గాండ్లపెంట

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి జాతీయ దినోత్సవ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి దాత సి హెచ్ డాక్టర్ ఇస్మాయిల్ అజాద్ రోటరీ క్లబ్ సభ్యులు సభ్యులు కిషోర్ రెడ్డి కర్ణాటక బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డిలు ఎంఈవో కృష్ణ నాయక్ వారి చేతుల మీదుగా పంపిణీ అందజసినట్లు ప్రధానోపాధ్యాయుడు టీ ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత మండలంలో చదువుకున్న విద్యార్థులకు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ దాదాపు 105 మందికి అందజేశానిని తెలిపారు అలాగే ఇటీవల జరిగిన పోటీలలో వకత్వ పోటీలలో గెలుపొందిన 24 మందికి మెమెంటోలు, పెన్నులు అందజేశారు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ అలి చిన్నప్పయ్య యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తహర్ అలీ పి టి యమ్ మురార్స వలీ రాజరత్నం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - కొత్తచెరువు

నిధుల దుర్వినియోగానికి పాల్పడిన లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుధారాణిపై చర్యలు తీసుకోవాలని. పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారంకొత్తచెరువులోని డీఈవో కార్యాలయంలో డిఇఒ కిష్టప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు పథకం కింద పాఠశాలకు మంజూరు అయిన నిధులను ఉపయోగించుకోకుండా వాటిని పక్కదారికి మళ్లించారని ఆరోపించారు. ఫేజ్ వన్ , ఫేజ్ 2 క్రింద 44 లక్షల 29వేల 630 రూపాయలు మంజూరు కాగా. 10 లక్షల రూపాయలు మాత్రమే పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. మిగిలిన వాటిని ఆమె సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ఈ అవినీతిపైయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హరి, దామోదర్ రెడ్డి, గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి రైతుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - అమరాపురం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వక్క, కొబ్బరి రైతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వక్క కొబ్బరి రైతు సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహప్ప తెలిపారు. ముఖ్యంగా కొబ్బరి, వక్క చెట్లు సాగు పట్ల కేంద్ర కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా నిధులు మంజూరు చేస్తోందన్నారు. కొబ్బరి, వక్క తోటలు కలిగిన రైతులకు కెరా సురక్ష బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు. బీమా పథకం కోసం లబ్ధిదారుల దరఖాస్తు ఫారంలో ప్రభుత్వం ప్రత్యేక స్కానర్ సౌకర్యాన్ని కల్పించినట్లు దీని ద్వారానే బీమా రుసుమును చెల్లించవచ్చునని అన్నారు. కొబ్బరి వక్క చెట్ల పెంపకం పై ప్రభుత్వం అందించే పథకాల పైన పూర్తి వివరాల కోసం తనను సంప్రదించాలని చెప్పారు.

మాట్లాడుతున్న మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఐఎం నాయకులు

హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలి

న్యాయవాదుల డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం

అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇచ్చిన హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ముందుకు వచ్చి హిందూపురాన్ని జిల్లాగా ప్రకటించమని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థనను గౌరవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులు, యువకులు, మేధావులు, మహిళా సంఘాలు, వ్యాపారవేత్తలు, అన్ని ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ప్రారంభించాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, రత్నకుమార్, ఉదయ సింహారెడ్డి, మురళి ,అతిక్ వేణుగోపాల్, వర్నారెడ్డి, అబ్దుల్ రెహ్మాన్, చంద్ర, కదిరిష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంగా ప్రకటించాలి :ఎంఐఎం

హిందూపురం కేంద్రంగా శ్రీసత్య సాయి జిల్లాను ప్రకటించాలని ఎంఐఎం నాయకులు డిమెండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఇమ్రాన్, మున్నాలు మాట్లాడుతు హిందూపురం పట్టణం అటు వ్యాపారం రంగం ఇటు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇప్పటికైన బాలకృష్ణ జిల్లా కేంద్రం కోసం ముఖ్యమంత్రితో చర్చించాలన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు అజాద్ భాషా, నూర్ అహ్మద్, షఫీ, షారుక్, నయజ్, షేక్ రిజ్వాన్, తౌఫీక్ తదితరులు పాల్గొన్నారు.

136	3-1-160/C	ఎస్ ఆంజినేయ బాబు	ఎస్ సంజీవప్ప	L29	హిందూపూర్ పార్టు-II	
137	3-1-0164	ఎస్.ఎ. బషీర్ సబ్	ఎస్ గఫార్	L30	హిందూపూర్ పార్టు-II	
138	3-1-164A	సి.ఇమామ్ ఖాన్ (చాంద్ భాషా)	షేక్ బషీర్ సాబ్	L31	హిందూపూర్ పార్టు-II	
139	3-1-0164	పెద్దారెడ్డి గారి సుధాకర్ రెడ్డి	రాజ శేఖర్ రెడ్డి	L32	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
140	3-1-0164	పెద్దారెడ్డి గారి సుధాకర్ రెడ్డి	రాజ శేఖర్ రెడ్డి	L32A	హిందూపూర్ పార్టు-II	
141	3-1-0184	ఎస్.ఎన్. శ్రీనివాసులు	ఎడిగ ఆదిలక్ష్మమ్మ	L33	హిందూపూర్ పార్టు-II	
142	4-1-185/A -13	షేక్ ఫర్హానా	కె యాకుబ్	L34	హిందూపూర్ పార్టు-II	
143	4-1-85d/ 1-b	ఎ మాలిని, వి. అనిత	అనీల్ కుమార్, వేణుగోపాల్	L35	హిందూపూర్ పార్టు-II	
144	4-1-0185	బి.వెంకటరమణ	దివంగత బి జె ఆదెప్ప	L36	హిందూపూర్ పార్టు-II	
145	4-5-25/16/1	టి శ్రీనివాసులు	టి నారాయణ స్వామి	L36A	హిందూపూర్ పార్టు-II	
146	4-1-0185	సి వెంకటేశ్వర్ రావు	ఎస్ చున్నపాపన్న	L37	హిందూపూర్ పార్టు-II	
147	4-1-0185	సి వెంకటేశ్వర్ రావు	ఎస్ చున్నపాపన్న	L38	హిందూపూర్ పార్టు-II	
148	4-1-185/d1,d2	ఎస్. శాంతమ్మ, ఎస్. ఉమాదేవి	ఎస్ సి బాబు	L39	హిందూపూర్ పార్టు-II	
149	4-1-185/ d1,d2	ఎస్. శాంతమ్మ, ఎస్. ఉమాదేవి	ఎస్ సి బాబు	L39A	హిందూపూర్ పార్టు-II	
150	4-1-185/ D1,D2	ఎస్. శాంతమ్మ, ఎస్. ఉమాదేవి	ఎస్ సి బాబు	L39B	హిందూపూర్ పార్టు-II	
151	4-1-0185	ఆర్ ఎ శ్రీధర్	ఆర్ అశ్వర్థ నారాయణ	L40	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
152	4-1-185/D3	శశికళ	ఎన్ సుధాకర్	L41	హిందూపూర్ పార్టు-II	
153	4-1-185/D	రామచంద్ర గుప్తా	సి నరసింహయ్య	L42	హిందూపూర్ పార్టు-II	
154	4-1-185/D3	మీనాక్షి	వెంకట సుబ్రమణ్యం	L43	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed in Hon'bel High Court of A.P., for compensation
155	4-1-185/d4	బేగం	నబీ రసూల్	L44	హిందూపూర్ పార్టు-II	
156	4-1-192/1	ఎన్.ఎం.సుజాత	ముర్గన్‌జి	L45	హిందూపూర్ పార్టు-II	
157	4-1-217A	హెచ్ నారాయణమ్మ	ఎన్ నాగేష్ రావు	L46	హిందూపూర్ పార్టు-II	
158	4-5-217D	మురళీధర్	అశ్వర్థనారాయణ శెట్టి	L47	హిందూపూర్ పార్టు-II	
159	4-5-217D	ఎస్ ఆర్ వెంకటేష్	ఎస్ ఎ రత్నయ్య	L48	హిందూపూర్ పార్టు-II	
160	4-1-220, 4-1-220D, 4-1-220B	ఎం వి కృష్ణమాచారి	ఎం వెంకట రమణాచారి	L49	హిందూపూర్ పార్టు-II	
161	4-1-0221	బి బద్రీనాథ్	పద్మనాభ గుప్తా	L50	హిందూపూర్ పార్టు-II	
162	4-1-0223	మధుసూధన్	పద్మనాభ గుప్తా	L51	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed by Eswar Prasad in Hon'bel High Court of A.P., for compensation
163	4-1-0223	మధుసూధన్	పద్మనాభ గుప్తా	L51A	హిందూపూర్ పార్టు-II	W.P.8602/2021 filed by Eswar Prasad in Hon%µ%bel High Court of A.P., for compensation

కమిషనర్, హిందూపురం పురపాలక సంఘం

ఆస్తి పన్ను తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - హిందూపురం

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

హిందూపురం మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్నును మున్సిపల్ అధికారులు విపరీతంగా పెంచారని, దీనివల్ల పన్ను చెల్లింపు దారులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారనిపన్ను చెల్లింపుదారుల సంఘం కార్యదర్శి దాసా సందేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర తో కలిసి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు విపరీతంగా పెంచిన ఆస్తి పన్నులకు సంబంధించి నోటీసులు జారీచేసి చెల్లించాలని ఒత్తిళ్ల చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని ఆస్తి పన్ను తగ్గించేలా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పన్ను చెల్లింపుదారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

12న ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

ప్రజాశక్తి - అమడగూరు

అమడగూరు ఎంపిపిపై ఈనెల 12న అవిశ్వాస తీర్మానం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సమయం దగ్గర పడుతుండడంతో మండలంలో ముమ్మరంగా చర్చలు సాగుతున్నాయి, ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈ నెల 12న నిర్వహించే ఓటింగ్‌కోసం ఆర్డీవో నుంచి మండలంలోని ఆరుగురు ఎంపిటిసిలకు నోటీసులు అందాయి. అయితే వారిలో ఇద్దరు ఎంపీటీసీలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో వారు వస్తారో రారో తెలియని పరిస్థితి ఉంది. సభ్యులు ఎంపీపీ వైపు మొగ్గు చూపుతారా లేదా వ్యతిరేకిస్తారా అనే చర్చ మండల వ్యాప్తంగా సాగుతోంది. గతంలో రెండున్నర సంవత్సరం ఒక్కరికి మరో రెండున్నర సంవత్సరం మరొకరికి అనే ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్న ఎంపీపీ గజ్జల ప్రసాద్‌రెడ్డి అందుకు అంగీకరిస్తాడా లేదా అని కూడా చర్చ సాగుతోంది. ఇప్పుడు ఎంపిపి పదవిని కోగిర జయమ్మ ఆశిస్తోంది. ఈనేపథ్యంలో ఎంపిటిసిలు ఎటు వైపు మొగ్గు చూపుతారో ఈనెల 12న దాకా వేచి చూడాల్సుంది.

బైక్ రైడర్లపై చర్యలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

పోలీసుస్టేషన్ వద్ద బైక్‌రైడర్లు

మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44పై బెంగళూరు, చిక్బలాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన యువకులు బైక్ రైడింగ్ చేస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. సోమందేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 56 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. విషయాన్ని పోలీసులు ఉన్నతాధికారులకు నివేదించటతో ద్విచక్ర వాహనాలను జిల్లా కేంద్రానికి తరలించాలని ఆదేశాలు రావడంతో వాహన యజమానులు పోలీస్ స్టేషన్ దగ్గర పెద్ద సంఖ్యలో కన్పించారు. కొందరు వాహనదారులు తాము స్థానిక కియా అనుబంధ సంస్థల్లో పని చేస్తూ థర్డ్ షిఫ్ట్ అయిపోయిన తర్వాత రోడ్డుపై వెళుతుండగా తమ వాహనాలను స్వాధీనం చేసుకున్నారని వాపోయారు. పోలీసులు తమ మాటలను వినకుండా తమ ద్విచక్ర వాహనాలు కూడా సీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గతంలో కూడా ఉరుసు సమయంలో బైక్ రైడింగ్ జరిగి పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని పోలీస్ చర్యలతో ఇప్పటికైనా బైక్ రైడింగ్ నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

పింఛన్ పునరుద్ధరించండి

ప్రజాశక్తి - గుడిబండ

అన్ని అర్హతలున్న తనకు పింఛను పునరుద్ధరించాలని మండల పరిధిలోని మద్దనకుంట గ్రామానికి చెందిన నాగోజప్ప కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో తనకు పింఛను వచ్చేదని ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తనకు పింఛను రద్దు చేసిందని వాపోయారు. ప్రస్తుతం తన వయస్సు 75 సంవత్సరాలు పైబడిందని కనీసం నడిచేందుకు కూడా శక్తి సామర్థ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంతో తన ఆవేదనను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారని అప్పటినుండి కార్యాలయాలు. అధికారులు. ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నానని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక చొరవ తీసుకొని రద్దు చేసిన తన పింఛనును పునరుద్ధరించాలని కోరుతున్నాడు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - లేపాక్షి

మండల కేంద్రం లోని జాతీయ రహదారి లో కుర్లపల్లి క్రాస్ వద్ద బుధవారం బొలెరో వాహనం ఢీ కొని నారాయణప్ప (70) మృతి చెందాడు. కుర్లపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప రోడ్డు దాటుతుండగా చిలమత్తూరు వైపు నుండి హిందూపురం వెళుతున్న బులెరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో నారాయణప్ప అక్కడిక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు లారీలుఢీ... డ్రైవర్లకు గాయాలు

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

మండలపరిధిలోని సుందరయ్య కాలనీ సమీపంలో హైవేపై బుధవారం రెండు సిమెంట్ లారీలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురు డ్రైవర్లు మోసిన్, గంగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ మోసిన్ లారీ క్యాబిన్ లో ఇరుక్కుపోవడంతో స్థానిక యువకులు, పోలీసులు అతి కష్టం మీద అతడిని బయటకు తీశారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - గుడిబండ

మండల పరిధిలోని మైనగానపల్లికి చెందిన నాగమ్మ అనే మహిళ ఇటీవల మృతి చెందింది. దీంతో ఆమె కుమారుడు మంజునాథ్‌కు జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వరప్రసాద్, బలిజ సంఘం సభ్యులు ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.చంద్రశేఖర్, గోపాల్, లక్ష్మీకాంతప్ప, కిష్టప్ప, చిత్తయ్య, నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

రైతుల అనుమతి లేకుండా భూములు సేకరిస్తే ప్రతిఘటిస్తాం

ఒపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. రామ్‌కుమార్

రైతులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

అభివృద్ధి పేరుతో రైతుల అనుమతులు లేకుండా భూములను సేకరిస్తే రైతన్నలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఒపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రామ్‌కుమార్ హెచ్చరించారు. హిందూపురం రూరల్ మండలంతో పాటు లేపాక్షి మండలం, సోమందేపల్లి మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రభుత్వం భూసేకరణతో వ్యవసాయ భూములను తీసుకొంటోంది. ఈ విషయంపై బుధవారం హిందూపురం మండలంలోని రాచపల్లి, చలివెందుల, మలుగూరు, చర్లపల్లి, బాలంపల్లి కొండూరు తదితర గ్రామాలలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పర్యటించి భూములు కోల్పోతున్న రైతులను కలిసి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతు తమకు ఇష్టం లేకున్నా ప్రభుత్వం బలవంతంగా భూమిని తీసుకొంటోందని వాపోయారు. ఇది చాలదన్నట్లు గ్రామాల్లో అధికార పార్టీ నాయకులతో ఒత్తిడి తెస్తున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి 90 శాతం మంది రైతులు నిరాకరిస్తున్నారన్నారు. ప్రజాభిప్రాయాలకు భిన్నంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని అన్నారు. గత 15, 20 సంవత్సరాల క్రితం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మడకశిర, పరిగి లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం, ఓడిసి ప్రాంతాలలో వేలాది ఎకరాలు భూ సేకరణ పేరుతో రైతుల నుంచి భూములను లాక్కోవడం జరిగిందన్నారు. సేకరించిన భూముల్లో ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను సైతం ప్రభుత్వాలు తీసుకురాలేదన్నారు. సేకరించిన భూములను తిరిగి ఆ రైతులకే ఇస్తూ వ్యవసాయ అభివద్ధికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేయాలన్నారు. చిలమత్తూరు వద్ద ఇదే టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో ఎల్సినా రాగ మయూరి అనే సంస్థకు కేటాయించిన భూముల్లో ప్రస్తుతం వెంచర్లు వేసి భూమిని అమ్ముకుంటున్నారన్నారు. కొంత మంది పారిశ్రామికవేత్తలు కారు చౌకగా భూమిని ప్రభుత్వం నుంచి తీసుకొని, అదే భూమిని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి వందల కోట్లు రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. సేకరించిన భూముల్లో పరిశ్రమలు రాక ఆ భూములన్నీ బీడు భూములుగా మారిపోవడంతో పాటు రియల్ ఎస్టేట్, మనీ లాండరింగ్ సాధనంగా భూములు మారుతున్నాయన్నారు. అభివృద్ధికి రైతు సంఘం వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరుతో పంటలు పండే భూములను చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతుల భూములను లాక్కోవడం తగదన్నారు. రైతుల అనుమతి లేకుండా భూములను సేకరించడానికి ప్రభుత్వం ముందుకు వస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చైతన్య గంగిరెడ్డి, పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్దారెడ్డి, ఒపిడిఆర్ శ్రీనివాసులు, ఎస్‌యుసిఐ నాయకులు గిరి, రంగనాయకులు, రైతు సంఘం నాయకులు కాసిం, కార్మిక నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.